ప్రయాణికుడికి ల్యాప్‌టాప్ అప్పగింత

ల్యాప్‌టాప్‌ను ప్రయాణికుడికి అప్పగిస్తున్న రైల్వే పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఓ ప్రయాణికు డు మరిచిపోయిన ల్యాప్‌టాప్, డెబిట్, క్రెడిట్ కార్డులను శనివారం రైల్వే పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఎస్ఐ మజీద్ సదరు ప్రయాణికుడి వివ రాలు తెలుసుకొని ఫోన్‌లో సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బి. లక్ష్మీనారాయణ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాడు. ఎస్ఐ మజీద్ అతడికి ల్యాప్‌టాప్, డెబిట్, క్రెడిట్ కార్డులను అప్పగించారు. ఈ సందర్భంగా బాధి తుడు లక్ష్మీనారాయణ రైల్వే పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. – మారేడ్‌పల్లి

అలరించిన హిందీ నాటకం

తెలుగు యూనివర్సిటీ : కర్టెన్ కాల్ థియేటర్ ఆధ్వర్యంలో శనివారం ఆబి డ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు హాలులో నవ్విస్తూ నిజాన్ని చాటి చెప్పిన పెట్రోమాక్స్ పంచాయత్ హిందీ నాటకం నవ్విస్తూ సందేశాన్ని పంచింది. ఫణీశ్వర్నాథ్ రేణు మూల కథాంశానికి డాక్టర్ వెంకట్ గోవాడ నాటకీకరణ చేశారు. సంతోష్ సురభి దర్శత్వంలో కళాకారులు గ్రామీణ జీవన శైలిలో నటించారు.

అయోధ్య రాముడికి పట్టువస్త్రాల సేవ ప్రారంభం

మగ్గం నేస్తూ పట్టు వస్త్రాల తయారీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

- పూజలు చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, జనవరి 20 : అయోధ్యలో ఈ నెల 22న జరిగే రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన తర్వాత జరిగే నవరాత్రి పూజా కార్యక్రమాల్లో ఒక రోజు స్వామివారికి పట్టు వస్త్రాల సేవ చేసు కునే అవకాశం సనత్‌నగర్‌కు చెందిన చేనేత కుటుంబాలకు దక్కింది. ఈ పట్టు వస్త్రాలకు దాతలుగా సనత్‌నగర్‌కు చెందిన పద్మశాలీ సంఘం వ్యవస్థాపకుడు గంజి కేదారితోపాటు పద్మ శాలి ట్రస్ట్ సికింద్రాబాద్ అధ్యక్షుడు ఎస్ఎస్ జయరాజు, బి.సతీశ్, గంజి రాజేశ్ ముందుకు వచ్చారు. దాంతో శనివారం ఉదయం పోచంపల్లి చేనేత కళాకారులతో సనత్‌నగర్ హను మాన్ దేవాలయ ఆవరణలోని శ్రీరామ మందిర ప్రాంగణంలో పట్టు వస్త్రాల తయారీని ప్రారంభించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి మగ్గంపై పట్టువస్త్రాల తయారీని ప్రారంభించారు. కార్యక్ర మంలో కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే తలసాని నివాళి

బన్సీలాల్‌పేట్,జనవరి20 : న్యూబోయి గూడ జై నగర్ కాల నీకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాబర్ట్ స్టీవెన్(50) శనివా రంఅనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బోయిగూడలోని స్టీవెన్ నివాసానికి వెళ్లి మృతదే హంపై పూలమాల ఉంచి నివాళిలర్పించారు. కుటుంబసభ్య లను ఓదార్చారు. అనంతరం సాయంత్రం క్రైస్తవ శ్మశానవాటి కలో స్టీవెన్ అంత్యక్రియలు జరిగాయి. డివిజన్ బీఆర్ఎస్ అధ్య క్షుడు వెంకటేశన్ రాజు పాల్గొన్నారు.

చంద్రశేఖరరావుకు స్వామివివేకానంద సేవా పురస్కారం

అడ్డగుట్ట,జనవరి 20: స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా నవభారతి నిర్మాణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలువురు సంఘ సేవకులకు స్వామి వివేకా నంద సేవా పురస్కారాలను అందజేస్తున్నా రు. ఇందులో భాగంగా దశాబ్దకాలంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎం. చంద్రశేఖర రావు(ఎంసీఆర్)కు ఈ ఏడాది స్వామి వివే కానంద సేవా పురస్కారం లభించింది. ఎమ్మె ల్సీలు బండా ప్రకాశ్, బొగ్గారపు దయానంద్, సినీ నటుడు బాబుమోహన్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం చంద్రశేఖరరావు విలేకరులతో మాట్లాడుతూ.. యువతకు ఆద ర్శమైన స్వామి వివేకానంద సేవా పురస్కా రాన్ని అం దుకోవడం సంతోషంగా ఉంద న్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్ర మాలు చేపడతానని పేర్కొన్నారు.

చంద్రశేఖరరావుకు పురస్కారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీలు బండా ప్రకాశ్, బొగ్గారపు దయానంద్

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, జనవరి 20 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుతామని మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను కలిసి పలు విషయాలను చర్చించారు. పార్లమెంటు ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు.

ఎయిర్ షో అదరహో..!

వింగ్ ఇండియా 2024 ఏయిర్ షోలో భాగంగా మూడో రోజు శనివారం బేగంపేట విమానాశ్రయం సందర్శకులతో కిటకిటలాడింది. బోయింగ్, ఎయిర్ ఇండియా, తదితర కంపెనీలకు చెందిన మొత్తం 21 విమానాలను ప్రదర్శనకు ఉంచారు. విమాన ఉత్పత్తులు, విడిభాగాలకు సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన 117 స్టాళ్లను ఏర్పాటు చేశారు. పిల్లలు, పెద్దలు, దూర ప్రాంతాలకు చెందిన వారు, ఏరోనాటికల్ విద్యార్థులు, శాస్త్ర సాంకేతిక అంశాల పట్ల ఆసక్తి ఉన్న వారు పెద్ద సంఖ్యలో హాజరై విమానాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. – అమీర్‌పేట్, జనవరి 20

తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆవిర్భావం

వేదిక ఏర్పాటు అనంతరం నినదిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 20: ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన విద్యార్థి నాయకులతో కలిసి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక ఆవిర్భవించింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం సెమినార్ హాల్‌లో శనివారం పలువురు విద్యార్థి నాయకులు సమావే శమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. వేదిక రాష్ట్ర చైర్మన్‌గా కంచర్ల బద్రి, మహిళా చైర్మన్‌గా దోనేవి కృష్ణలత, వైస్ చైర్మన్లుగా డాక్టర్ అందె కృష్ణ, రాధిక, మహదేవ్, రంజిత్ పుట్ట, సూర్యప్రకాశ్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా నలిగంటి శరత్, పూసపల్లి శేఖర్, డాక్టర్ చంద్రయ్య, కొత్త పల్లి బాలరాజు, బొట్టు అంజయ్య, బొడ్డు చంద్రకాంత్, కోఆర్డినేటర్‌లుగా దూడ పాక సురేశ్, జనగామ సంతోష్, పులిగంటి సురేశ్‌ను ఎన్నుకున్నారు. త్వరలో విధివిధానాలు, కార్యాచరణను ప్రకటిస్తామని చైర్మన్ కంచర్ల బద్రి తెలిపారు.

శ్రీకృష్ణ మఠంలో ప్రత్యేక పూజలు

మహేంద్రాహిల్స్‌లోని శ్రీకృష్ణ మఠంలో పూజలు నిర్వహిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

మారేడ్‌పల్లి, జనవరి20 : అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని మహేంద్రాహిల్స్‌లోని శ్రీకృష్ణ మఠంలో శని వారం శ్రీకృష్ణ భక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మఠంలో నవమాన పూజ, హోమంతో పాటు రామ తారకనామ హోమ పూజలు వైభవం గా నిర్వహించారు. పూజలో పాల్గొన్న భక్తు లకు అయోధ్య అక్షింతలను అందజేశారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యాక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదా లను అందజేశారు. కార్యక్రమంలో ఫౌండే షన్ అధ్యక్షుడు అనంతకృష్ణ, కార్యదర్శి శ్రీని వాస్, కోశాధికారి హరీశ్ కళ్యాణి, విక్రమ్, గణేశ్‌రావు, మూర్తి తదితరుల పాల్గొన్నారు.

రేపు వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పూజల ఆహ్వాన పత్రిక, పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కాచం రాము, భక్తులు

సికింద్రాబాద్,జనవరి20: నామాల గుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం హనుమాన్ చాలీసా పా రాయణం, పూజలు నిర్వహించ నున్నట్లు ఆల య కమిటీ మాజీ చైర్మన్ కాచం రాము తెలిపారు. ఈ కార్యక్రమాల ఆహ్వాన పత్రిక, పోస్టర్‌ను శనివారం ఆయన ఆలయ ప్రాంగణంలోభక్తులతో కలిసి విడుదల చేశా రు. ఈ నెల 22న సోమవారం అయోధ్య రా ముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు తమ ఇంటి నుంచి మట్టి ప్రమిద దీపాన్ని తెచ్చి మహా హారతి కార్యక్ర మంలోపాల్గొనాలనిఆయన పిలుపునిచ్చారు.

■ మార్కెట్‌లోకి కొత్త క్రెటా..

జూబ్లీహిల్స్,జనవరి 20: వీ హియర్ బై గీతా హ్యుందాయ్, మెట్టుగూడ బ్రాంచ్‌లో శనివారం హ్యుందాయ్ క్రెటా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏజీఎం రామ్ మూర్తి, ఆర్‌జె శేఖర్, జనరల్ మేనేజర్ ఎ.నరేందర్ కొత్త క్రెటా వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. బ్యాంక ర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

ఆలయాల్లో స్వచ్ఛ తీర్థ..

వాల్మికి ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ

మారేడ్‌పల్లి, జనవరి 20: స్వచ్ఛ తీర్థ కార్యక్రమంలో భాగంగా శనివారం కంటోన్మెంట్ ఐదో వార్డులోని మహర్షి వాల్మికి ఆలయ పరిసరాలను బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే. రామకృష్ణ శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేళ ప్రతి ఆలయం శుభ్రంగా ఉండాలని, ప్రజలంతా తమకు దగ్గర లోని ఆలయాలను శుభ్రం చేసుకోవాల న్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆలయాలను శుభ్రం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వాల్మికి సమాజ్ ప్రతినిధులు సతీశ్, రణ్వీర్, రాజు, వినోద్, అజయ్, మనోజ్, మహేశ్, రాజ్‌పాల్, తదిత రులు పాల్గొన్నారు.

వయోధికుల ఆటల పోటీలు ప్రారంభం

అమీర్‌పేట్, జనవరి 20 : ఆసరా కమిటీ ఖైరతాబాద్ ఆధ్వర్యంలో సనత్‌నగర్ మోడల్ కాలనీలో శనివారం వయోధికుల ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈపోటీలను జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ డిప్యూటీ కమిషనర్, ఆసరా కమిటీ అధ్యక్షుడు జగన్ ప్రారంభిం చారు. కమిటీ ఉపాధ్యక్షుడు జేఎస్‌టీ శాయి ఆధ్వర్యంలో పోటీలు ఉత్సాహంగా సాగాయి. తొలిరోజున క్యారమ్స్, చెస్, బ్రిస్క్ వాకింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఎస్ఆర్ న గర్, బీకేగూడ, అమీర్‌పేట్, సనత్‌నగర్‌కు చెందిన వయోధికులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. ఆదివారం కూడా ఆటల పోటీలు జరుగుతాయని జేఎస్‌టీ శాయి తెలిపారు.

'ధర్మచక్రం' ప్యానెల్ విజయం

అడ్డగుట్ట, జనవరి 20 : దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని లాలాగూడ వర్క్‌షాపు బ్రాంచ్ ఎస్సీ,ఎస్టీ రైల్వే ఉద్యోగుల మధ్య జరిగిన ఎన్నికల్లో ధర్మచక్రం ప్యానల్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందారు.ఉత్కం ఠభరితంగా సాగిన త్రిముఖ పోటీలో ధర్మచక్రం ప్యానల్ సభ్యులు విజయం సాధించారు. అధ్యక్షుడిగా ఎంవై అరవింద్, వర్కింగ్ ప్రెసి డెంట్‌గా కె.సుధాకర్, ట్రెజరర్‌గా బి.శ్యామ్‌రావు,అడిషనల్‌గా సెక్రట రీగా విజయ్‌కుమా ర్, సెక్రటరీగా సాయి వరప్రసాద్ గెలుపొందారు. అనంతరం వారు వర్క్‌షాపు ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పి.రవికుమార్, ముఖేశ్ కుమార్, బాల్‌రాజ్, సాయిరాజ్, శ్యామ్‌సుందర్, జగదీశ్, నాగరాజు, ప్రదీప్,రిటైర్డ్ ఉద్యోగిపాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద సంబురాలు జరుపుకుంటున్న గెలుపొందిన ధర్మచక్రం ప్యానల్ ఉద్యోగులు

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

బొల్లారం, జనవరి 20 : కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని లోతుకుంట సరస్వతినగర్‌లో పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శని వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన ప్రజ లకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్కా కొమురయ్య మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో జేవీ నర్సింగరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో విద్యార్థి మృతి

చిరంజీవి(ఫైల్)

ఉస్మానియా యూనివర్సిటీ, జన వరి20: ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం ఓ విద్యార్థి గుండెపోటుతో మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండ లం లింగంపల్లి గ్రామానికి చెందిన మాదాసు చిరంజీవి(30) ఓయూ క్యాంపస్‌లో ఎంకామ్, ఎంఈడీ పూర్తి చేసి పోటీపరీక్షలకు సిద్ధమవుతూ 'డి' హాస్టల్‌లో ఉంటున్నాడు. అయితే చిరం జీవి మూర్ఛవ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నాడు. ఈ క్రమం లో శుక్రవారం రాత్రి తొమ్మిది గంటల కు ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పడం తో స్నేహితులు అతడిని గాంధీ దవాఖా నకు తీసుకెళ్లారు. అప్పటికే తీవ్రమైన గుండెపోటు రావడంతో చిరంజీవి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

అమీర్‌పేట్, జనవరి 20 :సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.పురేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి పీఎస్ పరిధిలో రోడ్లపై అల్లరిమూకల స్వైర విహారాలకు అడ్డుకట్ట పడిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో శనివారం ఇన్‌స్పెక్టర్ సనత్న గర్ పీఎస్ పరిధిలోని రౌడీషీటర్లకు స్టేష న్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రశాం తతకు భంగం కలిగిస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. పీఎస్ పరిధిలోజూదం నిర్వహించకుండా చర్య లు తీసుకుంటున్నారు. ఎస్ఆర్‌టీ కాలనీ లోని ప్రధాన కూడళ్లలో రాత్రి వేళల్లో యువకులు తిష్టవేస్తుండం ఇబ్బందిగా ఉందని, పోలీసులు వారిపై దృష్టి సారిం చాలని స్థానికులు కోరుతున్నారు.

అర్హులు ఓటు నమోదు చేసుకోవాలి

బోయిన్‌పల్లిలో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు ప్రతాప్

- పలు చోట్ల ఓటరు నమోదు శిబిరాలు ఏర్పాటు

కంటోన్మెంట్, జనవరి 20:18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ పరిధి బోయిన్‌పల్లిలోని వివిధ పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాను సారం యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులుంటే సవరించుకోవచ్చని పేర్కొన్నారు. ఆదివారం సైతం కంటోన్మెంట్ పరిధిలోని కాలనీ కమ్యూనిటీ హాల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో అధి కారులు అందుబాటులో ఉంటా రని చెప్పారు. ఆయన వెంట వరా, ముకేశ్, నాగరాజు, గణేశ్, తదితరులు ఉన్నారు.

పద్మారావునగర్‌లోని ఎస్‌పీ కాలేజీలో ఓటరు నమోదు శిబిరాన్ని పరిశీలించిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్

బేగంపేట్ సర్కిల్‌లో..

బన్సీలాల్‌పేట్: ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను అర్హులు సద్వినియోగం చేసుకోవా లని బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్.శంకర్ సూచించారు. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు నమోదు శిబిరా లను శనివారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my clients (1) Kura Shiva Prasad, S/o.Kura Satyam (2) Kura Laxmi, W/o. Kura Shiva Prasad, R/o.Rasoolpura, Secunderabad (Purchasers/Vendees) intend to purchase Property bearing SCB No.2-21-055 on Plot No.40 in Survey Nos.1 & 7/3, admeasuring 300 Square Yards situated at Rasoolpura Secunderabad-500003, (T.S.) bounded by: North: SCB No.2- 21-056 South: SCB No.2-21-054 East: 23'-0" Wide Road West: SCB No.2-20-064 (Schedule Property) originally belongs to Birender Pal Singh @ B.P.Singh who died on 13-12-2015 leaving successors who inherited (1) Chandraprabha W/o. Late B.P.Singh, (2) B. Sheela W/o.J.P.Annd Raj Kumar (3) B.Meena W/o. Prem Raj Singh (4) B. Geeta W/o. R. Ashok (5) B.Sunita W/o. Parsuram Singh (6) B.Suman Devi D/o. Late B.P.Singh, (7) B. Sunil Singh S/o. Late B.P. Singh (Vendors/Sellors) and paid earnest money as advance towards part sale consideration.

If any person/s, institution/s, Department/s, Financier/s, Banks, Wakf Board, Dargahs, Co-Parceners or any person belongs to their family have any objection, interest, rights, claim, Mehre or lien over the above said property shall contact undersigned within 7 days from the date of publication of this notice along with Original relevant documents in support of their claim, rights, interests, objection in writing otherwise my clients shall directly proceed with the sale deed or deeds in their favour and no claim there after shall be entertained.

Sd/-THATTEPALLY SRINIVASULU, THATTEPALLY RADHIKA, THATTEPALLY SHIVASHREE , ADVOCATES
5-2-561, Risala Abdulla, Osmangunj, Hyderabad-95
Cell:7702908204, 9885057712